SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

303428

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములకు 13—50
నెల చందా 4—50
మీ ఊరు, ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక

FOUNDER VISODHARAKA K. NAGESWARARAO

ప్రముఖ దినపత్రిక
భారతి
చదివండి

విజయవాడ బుధవారం 28-1-1970 Regd H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 56 సంచిక 292 6 పుటలు 12 పైసలు

సంత్ ఫతేసింగ్ ఆత్మహుతి జరిగితే పంజాబ్ లో తీవ్ర పరిణామాలు తప్పవు

అందుకు కేంద్రమే బాధ్యురాలు కాగలదని గుర్నాంసింగ్ హెచ్చరిక

చండీఘర్‌ను పంజాబ్‌కు ఇస్తూ వెంటనే నిర్ణయం ప్రకటించాలని ముఖ్యమంత్రి అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 27:

చండీఘర్‌ను పంజాబ్ రాష్ట్రంలో విలీనంచేస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడు కోరారు.

లేని ప్రతిష్ఠకు పోయి కేంద్రప్రభుత్వం సంత్ ఫతేసింగ్ ఆత్మాహుతి సంఘటనకు అనుమతించినట్లయితే వారి అక్రమ చర్యవల్ల కలిగే సమాజ పరిణామాలకు ప్రత్యక్షంగా బాధ్యత వహించవలసి వుంటుంది అని నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీగుర్నాంసింగ్ హెచ్చరించారు.

ఇటీవల ప్రధాన మంత్రి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష పార్టీల నాయకుల సమావేశం చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలన్న పంజాబీ వాదనను బలపరచినదని ఆయన అన్నారు.

"నిరంకుశమైనది కాని, అవమానమైన నిర్ణయంగాని అమోదించబడదని పంజాబ్ ప్రభుత్వం తరపున నేను స్పష్టం చేస్తున్నాను. దేశీయాంగ మంత్రి ఆధ్యక్షతలో లోక్‌సభలో ఒక ప్రకటనచేస్తూ, బడ్జెట్ సమావేశ లోగా చండీఘర్ సమస్యపై నిర్ణయం తీసుకోనబడగలదని చేసిన ప్రకటనను గుర్తుకు తెచ్చుకోవాలి. ఇతర సమస్యలను చండీఘర్‌తో ముడిపెట్టడం రాజకీయ సంబంధమైన పన్నాగంవలె నాకు కనబడుతున్నది. అటువంటి రాజకీయ జాలీయు త్రోయుస్సుకు తీవ్ర విఘాతం కలిగిస్తాయి" అని గుర్నాంసింగ్ అన్నారు.

ప్రధాన మంత్రి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని గురించి ఆయన ప్రస్తావించి, చండీఘర్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేందుకుగాను వారి అభిప్రాయాలు తెలుసుకొనడానికి ఈ అసాధారణమైన పద్ధతి అవలంబించడం జరిగిందన్నారు.

"అఖిలభారత రాజకీయ పార్టీలు పంజాబీ వాదాన్ని స్పష్టంగా, నిర్ద్వంద్వంగా బలపరచి పంజాబ్‌కు అనుకూలంగా వెంటనే నిర్ణయం గైకొనాలని ప్రధాన మంత్రికి సూచించినవి. ముఖ్యంగా దీర్ఘకాలం జాప్యం చేస్తున్నందుకు బాధ్యత కేంద్రానికేనని, న్యాయమైన నిర్ణయాన్ని మార్గంలో బెదిరింపు సమస్యగా అడ్డురాదని కూడా వారు స్పష్టం చేశారు. వ్యక్తుల బెదిరింపులుకంటే న్యాయమైన నిర్ణయానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి" అని పంజాబ్ ముఖ్యమంత్రి అన్నారు.

చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలని ప్రజాభిప్రాయం వ్యక్తమయినప్పటికీ, ఏదో పాకులో తమ నిర్ణయం తెలుపడానికి కేంద్ర ప్రభుత్వం అయిష్టత వ్యక్తం చేస్తే, వారు నిర్యాణంగా వ్యవహరించగోరుతున్నారన్న నిర్ణయానికి రావలసి వుంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ వారుచెప్పే పెద్దమాటలు శుష్కనినాదాలు మాత్రమేనని అభిప్రాయపడవలసి వుంటుందని ఆయన అన్నారు.

చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలని కోరుతూ శ్రీ దర్శన్‌సింగ్ ఫెరుమాన్ ప్రాణత్యాగం చేసిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం 'రాతి గుండె' కరగలేదని ఆయన చెప్పారు.

సంత్ ఫతేసింగ్ విషయంలో కూడా అదే విధంగా జరిగితే రాష్ట్రమంత

(మిగతా 6 వ పేజీలో

కొండచెరియ విరిగి 30 మంది మృతి

సిలిగురి, జనవరి 27 : కాలింపాంగ్‌కు 22 మైళ్ల దూరంలో వున్న రిషివంతెన సమీపంలో కొండచెరియ విరిగిపడి గత శనివారం సరిహద్దు రోడ్డు నిర్మాణ సంస్థకు చెందిన 30 మంది మరణించినట్టు పోలీసుకు అందిన సమాచారవల్ల తెలుస్తున్నది.

శిథిలాల నుంచి ఇంతవరకు 27 శవాలికి కాయాలను బయటకు తీశారు. మరి నూరు ఇంకా మట్టిదిబ్బగున కూరుకుపోయి వున్నట్టు నిశ్చయించబడుతున్నది.

చండీఘర్ కై ఫతేసింగ్ నిరాహార దీక్ష ప్రారంభం

—ఫిబ్రవరి 1 న ఆత్మాహుతి

అమృతసర్, జనవరి 27:

చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చవలసిందిగా కోరుతూ అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్న ఉదయం 10 గంటలకు ఇక్కడి తన ఆరు రోజుల నిరాహార దీక్ష ప్రారంభించారు నిరాహార దీక్ష అనంతరం ఫిబ్రవరి 1న తాను ఆత్మాహుతి చేసుకోనగలనని ఆయన ప్రకటించారు.

చండీఘర్‌ను పంజాబ్‌కు ఇవ్వవలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ విషయంపై కేంద్రాన్ని, ఒప్పించేందుకుగాను తాను నిరాహారదీక్ష ప్రారంభించినట్టు ఫతేసింగ్ ప్రకటించారు.

తన నిరాహారదీక్ష కేంద్రాన్ని బెదరించడానికి ఉద్దేశించిన చర్య ఎంతమాత్రం కాదని ఆయన వివరించారు. కేంద్రం తన చర్యకు బెదిరింపులతో సంబంధం పెట్టడం విచారకరమని, బెదిరింపుల పట్ల తనకు నమ్మకం లేదని ఆయన అన్నారు.

కేంద్రం అవలంబిస్తున్న కఠిన వైఖరి కారణంగా తాను ఈ నిరాహారదీక్షకు పూనుకొనవలసి వచ్చిందని, 1966 లో అప్పుడు లోక్ సభ సభ్యుడుగా వున్న శ్రీ హుకుంసింగ్ ద్వారా తనకు ఇవ్వబడిన హామీలను కేంద్రం ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు.

1966 డిసెంబర్ 27 న నిరసన శ్రీ ఫతేసింగ్ ఆత్మాహుతి చేసుకోనున్న తరుణంలో, కేంద్ర నాయకులు ఆ చర్యను వివరించారు.

నిన్న రిపబ్లిక్ దినోత్సవంనాడు ఫతేసింగ్ ప్రారంభించిన నిరాహారదీక్షకు ప్రభావం పంజాబ్ అంతటా కనిపించింది. రిపబ్లిక్ దినోత్సవాలలో మంత్రులు పాల్గొనలేదు. విరసన దినం జరిపిన అకాలీ కార్యకర్తలు రిపబ్లిక్ దినోత్సవ సభలకు అంతరాయం కలుగచేయడానికి ప్రయత్నించారు.

అకాలీ మంత్రులంతా నల్ల బ్యాడ్జీలు ధరించారు.

పెక్కు ప్రాంతాలలో నల్లజెండాల ప్రదర్శన జరిగింది. కొన్నిచోట్ల జాతీయ జెండాను లాగివేసి దించేశారు.

59 సంవత్సరాల వయస్సుగల ఫతేసింగ్ పవిత్ర అకాలీ తఖ్‌త్‌కు సమీపంలో వున్న భవనంలో తను ప్రస్తుతం వుంటున్న గదిలో నిరాహార దీక్ష ప్రారంభించారు.

పాదుగాటకుర్తా, నల్లటిశాలువా, తెల్ల తలపాగాతో ఫతేసింగ్ స్వర్ణ దేవాలయానికి అభిముఖంగా వున్న అకాలీ తఖ్‌త్ మూడు అంతస్తులనుంచి తన లక్ష్యం విజయవంతం

(మిగతా 6 వ పేజీలో

చండీఘర్‌కోసం ప్రధాని వద్ద నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, జనవరి 27 : చండీఘర్ హర్యానాకు చెందాలని కోరుతూ, నిన్న మధ్యాహ్నానంనుంచి ప్రధాని ఇంటివద్ద ఫార్వర్డ్ బ్లాక్ హర్యానా రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ కె కె తుఫాన్ నిరాహారదీక్ష ప్రారంభించారు ఈ దీక్ష ఆరు రోజులపాటు సాగుతుంది.

దీక్ష అనంతరం ఫిబ్రవరి 1 వ తేదీన సంత్ ఫతేసింగ్ నిన్న 7 గంటలు ముందుగా 'ఆత్మాహుతి' చేసుకుంటానని కూడా తుఫాన్ ఇదివరకు ప్రకటించారు

తుఫాన్‌తోపాటు రామచంద్రయాదవ్ సహా మరో ఎలుగురు నిరశనదీక్ష ప్రారంభించారు తుఫాన్‌తోపాటు తాను కూడా ఆత్మాహుతి చేసుకోడానికి రామచంద్రయాదవ్ సంకల్పించారు.

స్వదేశీ, విదేశీ టాంకుల ప్రదర్శన

ఢిల్లీలో రిపబ్లిక్ వేడుకోత్సవ విన్యాసాలలో విశేషం: విమాన విన్యాసాలు రద్దు

న్యూఢిల్లీ, జనవరి 27 :

భారతదేశపు ఆయుధ సంపత్తికి కొత్తగా జతచేయబడిన టాంకులు మొదలైనవి—ఇటు దేశంలోనే తయారైనవి, అటు విదేశాలనుంచి సంపాదించినవి—నిన్న 20 వ రిపబ్లిక్ వార్షికోత్సవాల విన్యాసాలలో ప్రముఖంగా పాల్గొన్నాయి.

భారతదేశంలో తయారయిన వైజయంత టాంకులకుతోడు, రష్యన్ టి-55 మధ్యతరగతి టాంకులు, పి. టి. 76 ఆంఫిబియస్ టాంకులు వీటిలో వున్నాయి.

విన్యాసాలలో అత్యంత ఆకర్షణీయమైనది చివరది అయిన 152 విమానాల విన్యాసం వాతావరణం బాగోలేనందువల్ల రద్దయింది.

మొన్న సాయంకాలం తుపాను తర్వాత ఆకాశం దట్టంగా మేఘావృతం అయివున్నప్పటికీ, విన్యాసాలను చూడడానికి జనం తెల్లవారుజామునుంచే గుమికూడనారంభించారు వర్షం కురిస్తే తడవకుండా వుండడం కోసం గొడుగులను మంచిదని చాలామందిగొడుగులు, రెయిన్‌కోట్లు మొదలైనవాటిని తెచ్చుకొన్నారు. అయితే ప్రొద్దెక్కేసరికి ఆకాశం నిర్మలం కావారంభించింది. 90 నిముషాల సేపు జరిగిన శోభాయమానమైన విన్యాసం ముగిసే సమయానికి వాతావరణం మెరుగుపడింది.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధికార శాంతనాలతో, ఆరు అశ్వాలుపూన్చిన బగ్గీపై గౌరవ వందన స్వీకారస్థలానికి తరలివచ్చారు. బగ్గీ వెనుకరాష్ట్రపతి అంగరక్షకదళంలోని అశ్విక దళం వచ్చింది.

రాష్ట్రపతి బగ్గీనుంచి దిగగానే 31 సార్లు తుపాకులను ప్రేల్చడంద్వారాను, బ్యాండు దళం జాతీయగీతాన్ని ఆలపించడంద్వారాను ఆయనకు వందనం సమర్పించబడింది. ప్రధాన మంత్రి రాష్ట్రపతికి స్వాగతం పలికి రక్షణ మంత్రిని, రణశాఖ సహాయ, ఉపమంత్రులను, త్రివిధబలాల అధిపతులను పరిచయం చేశారు.

ఆ తర్వాత శ్రీ గిరి ప్రత్యేకంగా జరిగిన కార్యక్రమంలో రాజఘట్ రెజిమెంట్‌కు చెందిన కెప్టెన్ జస్‌సింగ్‌కు అశోకచక్రాన్ని బహూకరించారు.

రాష్ట్రపతి రావడానికి చాలాసేపు ముందు గానే విమానాకారంలో అలంకరించబడిన రెండు హెలికాప్టర్లు గింతుతూ, వంకరలు తిరుగుతూ విన్యాసమార్గంపైగా ఎగురుతూ ప్రజలకు

మిగతా 4 వ పేజీలో)

రాయలసీమలో 100 చిన్న పరిశ్రమలు

రు 3 కోట్లతో 5 సంవత్సరాలలో స్థాపనకు ప్రత్యేక పథకం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 27—రాయలసీమలోని 28 తాలూకాలలోను, మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు తాలూకాలలోను 1970 ఏప్రిల్ 1 మొదలు 5 సంవత్సరాలలో రు. 3 కోట్ల ఖర్చుతో 100 లఘుపరిశ్రమలను నెలకొల్పుటకు సంబంధించిన ప్రత్యేక పథకం ఒకటి సిద్ధం చేయబడింది.

ఈ రు. 3 కోట్లలోను ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ రు. 1 కోటి అందజేస్తుందని సంస్థ చెయిర్మన్ శ్రీ సి. మాధవరెడ్డి తెలియజేశారు.

500 మంది విద్యావంతులైన యువకులకు, పూర్తి నిపుణత, కొంతమేరకు నిపుణతగల కార్మికులు 2 వేలమందికి యీ పథకంవలన ఉపాధి లభిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ 100 లఘుపరిశ్రమల మూలంగా నాల్గవ ప్రణాళిక ఆఖరుకు మరొక 10 వేలమందికి ఉపాధి లభించుటకు అవువుగా పరిశ్రమలు వృద్ధిచెందగలవని భావించబడుతున్నది. వీటిలో లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ రు. 76 లక్షల ఖర్చుతో నెలకొల్పనున్న 25 కర్మాగారాలు కూడా చేర్చి చెప్పబడినవి.

అనావృష్టికి తీవ్రంగా గురిఅయిన రాయలసీమలో లఘుపరిశ్రమలను అభివృద్ధి చేయుటకు యీ ప్రత్యేక పథకం ఉద్దేశించబడిందని శ్రీ మాధవరెడ్డి తెలియజేశారు. రాయలసీమ అనావృష్టికి గురిఅవటమేకాక, పారిశ్రామికంగా చాల వెనుకబడిన ప్రాంతం అని ఆయన అంగీకరించారు. యీ ప్రాంతంలో ప్రధానమైన పరిశ్రమలేవీ లేవు. లఘుపరిశ్రమలు కూడా అంతంత మాత్రమే. ఖనిజాలు, చమురు ఆధారంగా వుండే పరిశ్రమలు ఇక్కడ అభివృద్ధి చెందుటకు మంచి అవకాశాలు వున్నవి. రాయలసీమ హోటళ్లు, మంచిరకం సున్నపురాయి, పలకలు, గ్రానైటు మొదలైన ఖనిజసంపద బాగా వున్నది. నూనెగింజలు ప్రత్తి, వారింజరకానికి చెందిన పండ్లు లక్కడ బాగా లభ్యం అవుతాయి. ఈ స్థానికంగా లభ్యం అయే సొమ్ము ఏదార్థాలతో ప్రజలకు శాశ్వతమైన ఉపాధికల్పన లక్ష్యంతో పలులఘు పరిశ్రమలను స్థాపించుటకు సంకల్పించబడింది అన్నారు. కార్మికుల ప్రయోజనానికి ముఖ్యంగా ప్రాధాన్యం ఇచ్చి, యీ పరిశ్రమలను నెలకొల్పుతున్నామని, వీటిలో కొన్నిటిని ఆ తరువాతదశలో పరిశ్రమలకు మాతృవలెగా వుండేట్లు ఏర్పాటు చేయబడుతున్నవని శ్రీ మాధవరెడ్డి నిరూపించారు.

మార్కెటు గురించి మరియు దిగుమతుల గురించి పరిశీలించి, నిపుణుల సలహాలతో 1970 మార్చినాటికి ఏతాలు సమగ్రంగా తయారు చేయుటం జరుగుతుంది. పథక

(మిగతా 4 వ పేజీలో)

మమ్ములను విడిచి వెళ్ళిన సహచరుడు

జననం 17-2-1920 మరణం : 18 1 1970

డి. విశ్వనాథ శర్మ

మూడు దశాబ్దాలుగా మాతో ఒకరై మా అందరికి ఆప్తులయిన శ్రీ శర్మగారు హఠాత్తుగా మమ్ములను వదలి వెళ్ళిపోయారు.

సాంఘికసేవ లక్ష్యసాధనకోసం కృషిచేస్తున్న మాలో ఒకరుగా ఆయన మా భావనకు రూపకల్పన చేసి, శక్తికొలది సహకరిస్తూ వచ్చారు.

50 సంవత్సరాల జీవితంలో పరిచయమయిన ప్రతి వ్యక్తినీ పరమ ఆప్తులను చేసుకున్న స్నేహశీలి ఆయన. భావుకత, సామర్థ్యంగల వ్యక్తి. నిరాడంబరుడు. నిగర్వి. వారి మృతి వారి స్నేహ ప్రపంచానికి తీరని లోటు.

వారికి మా హృదయపూర్వకమైన శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

నవయుగ ఫిలింస్
శ్రీ ఫిలింస్
అనిల్ ప్రభాస్ ప్రైవేట్ లిమిటెడ్

తొందరగా పోనీరా సంబరాలరాంబాబు చూడాలి



3 వవారం

చలనచిత్రాందు శ్రీరమణీచిత్రం
సంబరాలరాంబాబు
అక్కినేని, జమున, ఆర్. నాగేశ్వరరావు, కె. విశ్వనాథ్, మోహన్‌బాబు
శ్రీశ్రీ సమర్పణ
కె. విశ్వనాథ్

భారత ప్రభుత్వము

1952. గనుల చట్టము

ఓవర్‌మెన్స్ సర్టిఫికేటు ఆఫ్ కాంపిటెన్సీ పరీక్షలు—

ఓవర్‌మెన్స్ సర్టిఫికేటు ఆఫ్ కాంపిటెన్సీ రెండవ క్వార్టర్లీ పరీక్షలు ధన్‌బాద్ నందల ఇండియన్ స్కూలు ఆఫ్ మైన్స్‌నందు గాని, లేక పరీక్షకు హాజరగుటకు ఆమోదింపబడిన అభ్యర్థులకు జారీచేయబడు అధికార పత్రములందు తెలియజేయబడు స్థలములందుగాని 1970 మేనెల 18 తేదీన నడుపబడును. ఇందుకు ఫీజు రు. 10/- మాత్రమే. సర్దార్స్ మరియు సక్రమమైన గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికేట్ పొందియున్న యే చదువుకొన్న అభ్యర్థియైనా యీ పరీక్షకు హాజరు కావచ్చును. సర్దార్ సర్టిఫికేట్, గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికేట్ మరియు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేటు లేనివారు యీ పరీక్షకు దరఖాస్తు చేయనక్కరలేదు. గ్యాస్ టెస్టింగ్ మరియు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేటు యొక్క కాలపరిమితి కనీసము పరీక్ష తేదీనకన్నా ఇవ్వబడి వుండవలెను. ఈ ఓవర్‌మెన్స్ సర్టిఫికేటు పరీక్షకు యింతకుముందు హాజరై తప్పిపోయిన అభ్యర్థి సదరు పరీక్ష తేదీలగాయకు ఆరునెలలకన్నా మరల పరీక్షకు హాజరగుటకు అర్హులుగారు.

పరీక్షలకు సంబంధించిన వివరములు, అందుకు సంబంధించిన దిక్షిత దరఖాస్తు ఫారములు ఫోర్మన్ కోర్డ్ ఆఫ్ (కోల్) మైనింగ్ ఎగ్జామినేషన్స్ వారి ఆఫీసు నుండిగాని మరియు ది డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ధన్‌బాద్, తూర్పు రైల్వే వారి ఆఫీసులందు పొందవచ్చును. అన్ని విధముల తగినట్లు పూర్తిచేసిన దరఖాస్తులను తేది 19—3—1970 న లేక అంతకు ముందుగా ఈ ఆఫీసుకు చేరునట్లు పంపవలెను.

davp 591(16)/69

జిల్లా పరిషత్ కర్నూలు

టెండరు నోటిఫికేషన్

ఈ క్రింద వివరించిన పరిమాణము ఉక్కు సామగ్రి, పళ్లలు చేయుటకై అవసరమగు పరికరములనుండి సీల్డు కొటేషనులు కోరబడుచున్నవి. అందుకు సంబంధించిన షరతులు, విధానములు ఈ క్రింద వివరించబడి యున్నవి.

1. కొటేషన్ పంపగోరు పరికరము ఎత్తిన్ను డిపాజిట్ సొమ్ము క్రింద రు 1000 రైలుకి చలాన్ ద్వారా కర్నూలుజిల్లా పరిషత్ ఫండ్సుకు చెల్లించినట్లు, కలెక్టరు తాలూకా తాలు పత్రమిదలెను.

2. పరికరము పరీక్షింపబడిన తరువాత పుక్కునే పన్నులు వేస్తూ, పాత ఆ విధముగా పరీక్షింపబడిన ఉక్కునే పన్నులు చేసియున్నట్లు, అవసరమైన సర్టిఫికేట్లు తాలూకు చేయవలెను.

3. సీల్డు కొటేషనులు జిల్లా పరిషత్ ఆఫీసునకు తేది 31 జనవరి 1970 సా॥ 4 గంటలకు లేక యింకా అంతకుముందే చేరవలెను.

4. పన్నులు అర్డరు జారీ చేయబడిన తేదీ నుండి (16) దినములలోగా పన్నులు పూర్తి చేయవలెను.

5. పన్నులు చేయబడు ఉక్కునకు రేటు రూపాయలు, పైసలు అంకెలు మరియు అక్షరాలలో తెలియజేయవలెను. పైకెట్లలో కర్నూలుకు తెప్పించి, జిల్లాపరిషత్ చేయుటకు అయ్యే ఖర్చులు కూడా చేర్చవలెను.

6. కొటేషనులు అంగీకరించే అధికారమును యీ క్రింది సంతకదారులు తమకు ఉంచుకొని యున్నారు. మరియు తక్కువ వెలదారునే అంగీకరించవలసినదు కొన్నిసార్లు ఏ కారణము తెలుపక, యే కొటేషనుగాని లేక అన్ని కొటేషనులు గాని తోసివేయగల అధికారము కూడా యీ క్రింది సంతకదారులకు కలిగియున్నారు.

7. నిర్ణీత తేదీలోగా సామగ్రి పన్నులు చేయని యెడల, ఎత్తివేసి డిపాజిట్ ముట్టవలసి కొనవలసి యుండును.

వరుస నెంబరు	కావలసిన ఉక్కు వివరములు	మెట్రిక్ టన్నులలో కొటేషన్ కావలసిన పరిమాణం
1	2	3
1.	10 ఎం ఎం పైజు	15 టన్నులు
2.	12 ఎం ఎం పైజు	15 టన్నులు
3.	18 ఎం ఎం పైజు	20 టన్నులు

జిల్లా పరిషత్ కర్నూలు } కా॥ మూ॥ కార్యదర్శి, స్టోర్స్ & స్టోర్స్ ఇంజనీరు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

1970 మార్చి—మే నెలలో జరుపబడగల యూనివర్శిటీ పరీక్షలు యీ క్రింద వివరించిన తేదీలలో జరుగగలవని యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది. పూర్తి వివరములుగల టైమ్‌టేబుల్స్ కాలేజీ ప్రిన్సిపాల్స్‌కు అందజేయబడును. 1970 మార్చి మొదటివారం ఆంధ్ర ప్రదేశ్ గెజిట్‌నందుకూడా ప్రకటింపబడును.

క్ర.నెం.	పరీక్ష పేరు	ప్రారంభపు తేదీ
1.	మెట్రిక్యులేషన్, [పాత మరియు కొత్త రెగ్యులేషన్స్] స్కూల్ యూనివర్శిటీ మరియు ఓరియంటల్ టైటిల్స్. [ప్రవేశ పరీక్షతో సహా]	30 మార్చి 1970
2.	పార్టు I మొదటి యేడాది బి.ఏ., బి.ఎస్‌సి., బి. కాం, [రిజైజ్‌డ్ రెగ్యులేషన్] మరియు బి. ఏ. [శాస్త్రములు.] డిగ్రీ పరీక్షలు.	6 ఏప్రిల్ 1970
3.	పార్టు I రెండవ యేడాది బి. ఏ., బి.ఎస్‌సి., బి.కాం. [రిజైజ్డ్ రెగ్యులేషన్,] మరియు బి. ఏ. [శాస్త్రములు] డిగ్రీ పరీక్షలు.	8 ఏప్రిల్ 1970
4.	పార్టు II బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. డిగ్రీ పరీక్షలు [మూడు యేండ్ల పాత రెగులేషన్స్] మరియు పార్టు II మొదటి యేడాది బి. ఏ., బి. ఎస్‌సి, బి. కాం. [రిజైజ్డ్ రెగ్యులేషన్స్] మరియు బి. ఏ. [శాస్త్రములు] డిగ్రీ పరీక్షలు.	14 ఏప్రిల్ 1970
5.	పార్టు II — రెండవ యేడాది బి. ఏ, బి. ఎస్‌సి., డి. కాం. [రిజైజ్డ్ రెగ్యులేషన్స్] మరియు బి. ఏ. [శాస్త్రములు] డిగ్రీ పరీక్షలు.	16 ఏప్రిల్ 1970
6.	పార్టు II — మూడవ యేడాది బి.ఏ., బి.ఎస్‌సి. మరియు బి.కాం. డిగ్రీ [రిజైజ్డ్ రెగ్యులేషన్స్] మరియు బి.ఏ. [శాస్త్రములు] డిగ్రీ పరీక్షలు.	17 ఏప్రిల్ 1970
7.	రి—అర్గనైజ్‌డ్ మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి & బి.కాం. డిగ్రీ, బి.ఏ. [సంస్కృత శాస్త్రములు] మరియు బి.ఎస్‌సి. స్పెషల్ [హోమ్ సైన్సు] డిగ్రీ పార్టు I రి లాంగ్వేజస్ పరీక్షలు.	6 ఏప్రిల్ 1970
8.	రి—అర్గనైజ్‌డ్ మూడు యేండ్ల బి.ఎస్. [స్పెషల్ హోమ్ సైన్స్] డిగ్రీ పార్టు II [గ్రూప్ 'ఏ'] వజీసిటీయరీ సబ్జెక్ట్స్ పరీక్షలు.	13 ఏప్రిల్ 1970
9.	బి. మ్యూజిక్, సంగీత విశారద, నాట్యవిశారద, వాద్య విశారద టైటిల్స్, చిత్రకళా విశారద.	6 ఏప్రిల్ 1970

ఎం. ఏ/ఎం. ఎస్‌సి., మెడికల్, లా ఎంట్రెన్సింగ్ బి. ఇడి. డిగ్రీ పరీక్షల ప్రారంభపు తేదీలు ప్రత్యేకంగా ప్రచురింపబడును.

హాల్ టిక్కెట్లు, టైమ్ టేబుల్ మరియూ అన్ని పరీక్షలకు అభ్యర్థులకు వారి యందు సంబంధ కాలేజీల పరీక్షా కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్స్‌కు పంపబడును. అభ్యర్థులు ఆయా పరీక్షలకు మూడు రోజులు ముందుగా వారియొక్క హాల్ టిక్కెట్లను కాలేజీవారినుండి పొందవచ్చును.

(ఉత్తర్వుల్లో)

యూనివర్శిటీ ఆఫీసు తిరుపతి తేది: 17-1-1970

(సం) కె. బి. వి. సుబ్బరాజు, రిజిస్ట్రారు.

1970 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుపైన మీ పుట్టిన తేదీనైనా వ్రాసి మీ అదృష్టము తెలుసుకోండి.

ఇప్పుడు నెలలో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సరిగా మరో ప్రమోషన్ & బ్రాంచ్‌ఫారు, పిల్లల సంగతి, వివాహం, ఇతర సంతోషాలు మరియు చెడు సన్నివేశాలు శాంతిచేసుకొనే విధానములు రు. 1—25 లకే సంపాదించుడి. పూర్తి జీతదనం, లక్కదశాదాదాపు పన్నిచెందగలరు.

PT. DEVDUTT SHASTRY
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86. JULLUNDUR CITY

వేలము అమ్మకము

దక్షిణ రైల్వేకు చెందిన డిపోలు (1) జనరల్ స్టోర్స్ డిపో, పెరంబూరు వద్దగల తేది 1970 ఫిబ్రవరి 2, 9, 16, 23 మరియు (2) జనరల్ స్టోర్స్ డిపో, మైలాపూరువద్దగల 4—2—1970 తేదినాడు (3) ఇంజనీరింగ్ స్టోర్స్ & మెకానికల్ స్టోర్స్ డిపో, పోల్డ్‌వర్క్ పనిచేసే తేది 25—2—1970 నాడు, ప్రతిదినము ఉ॥ 9 గంటలకు రైలు పట్టాలు, రోలింగ్ స్టాకు, కీ-రోబుల్ మెట్టింగ్ స్క్రాపు, కంటెయినర్లు, ఫెర్రస్ & నాన్‌ఫెరస్ స్క్రాప్ వగైరా వాడికున్న మ్యుజియమ్, మద్రాసు-1 వారిచేత పరిశీలించి వేలములో పాల్గొనగలరు.

పార్టనర్‌షిప్ రద్దు

విశాఖపట్నం

విశాఖపట్నం పౌర సివిల్ న్యాయస్థానం వద్ద అనుభవించే (Usufructory rights) పబ్లికేషన్ బిజినెస్ 9.2.70 తేది ఉ. 11 గంటలకు సివిల్ న్యాయస్థాన అధికారి కార్యాలయము, పౌరసివిల్ న్యాయస్థానము, విశాఖపట్నం నందు బహిరంగ వేలము నిర్వహించెదరు. వీజశాలము అప్రూవర్ తేదీ నుండి 28 ఫిబ్రవరి 1971 తేదీవరకు. పైన్న పాట మొత్తములో 50 శాతం మొత్తమును లాభకరముగా పాటదారుడు పాట మొత్తములో 10 శాతం సొమ్మును కాష్‌గా చెల్లించి, ఆతనిపాటను అంగీకరించినయెడల ఒక ఎగ్రిమెంట్ వ్రాసి యివ్వవలెను. వేలము పరతులు, నిబంధనలు వగైరా యితర వివరములను ఏరోడ్రోమ్ ఆఫీసర్, సివిల్ ఏరోడ్రోమ్, విశాఖపట్నంవారి ఆఫీసునుండి అన్ని పనిదినాలలోనూ ఉ. 11 గం. నుండి సా. 4 గం. వరకు పొందవచ్చును.

davp 621 (64)/69

ఆంధ్రప్రదేశ్ సేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపర్చిన పనులకు ఒక్కొక్క కేంద్రమునకు వేర్వేరుగా నిర్ణీత షెడ్యూలులో పేర్కొనిన టెండర్లను 26 - 2 - 1970 తేది సా. 3 - 00 గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం - 2 వారు కోరుచున్నారు.

టెండరు షెడ్యూలు తేది 1 -2 -70 నుండి లభించగలవు.

వ. నెం.	పని వివరము	కాంట్రాక్టు తరహా	పని సుమారు విలువ	ధరావతు	టెండరు డాకుమెంట్ ఖరీదు
		రు.	రు.	రు.	పై.
1.	సింహాచలంవద్ద సెంట్రల్ స్టోర్స్‌కు రక్షణ ఏర్పాట్లు, అభివృద్ధిపనులు చేయుట.	కె -2	110000	2750	10 -30
2.	అమరావతిపనివద్ద స్టోర్ షెడ్డు, ప్రహరీగోడ నిర్మాణము మరియు డివిజనల్ స్టోర్సుకు రక్షణ ఏర్పాట్లు వగైరా చేయుట.	కె -2	80000	2000	10 -30
3.	విజయనగరంవద్ద స్టోర్ షెడ్డు ప్రహరీగోడ నిర్మాణము మరియు డివిజనల్ స్టోర్సుకు రక్షణ ఏర్పాట్లు చేయుట.	కె -2	80000	2000	10 -30
4.	పార్వతీపురంవద్ద స్టోర్సు షెడ్డు ప్రహరీగోడ నిర్మాణము మరియు డివిజనల్ స్టోర్సుకు రక్షణ ఏర్పాట్లు చేయుట.	కె -2	80000	2000	10 -30
5.	సింహాచలం స్టోర్సువద్ద షెడ్డుకు పైడ్‌వాలింగ్ నిర్మాణము.	కె -2	4000	100	5 -15

టెండరు డాకుమెంట్లు ఖరీదును చీఫ్ అకౌంటెంట్, ఎక్స్‌పెడిటర్, విశాఖపట్నం - 2 వారి పేర్న క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టును తీసుకొని తేది 25 - 2 - 1970 సా. 3 గంటలలోగా సూపరింటెండింగ ఇంజనీరువారి కార్యాలయము, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం - 2 నందు దాఖలుపర్చి టెండరు ఫారములను పొందవచ్చును.

టెండర్లు గడువుతేదీనాడు అనగా తేది 26 - 2 - 1970 న సా. 4 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

పోస్టుద్వారా పంపినప్పుడు టెండరు పెట్టు చేరుటలో జరుగు జాప్యములకు లేదా వాటికి ఏవిధంగా నష్టము జరిగినను ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

టెండరు డాకుమెంట్లు ఖరీదు ఎట్టిపరిస్థితులలో తిరిగి యివ్వరు.

ధరావతు యొక్క పూర్తి నిలువకు డిమాండు డ్రాఫ్ట్ జతపర్చకున్నను, ధరావతును జతపర్చినట్లు కవరుయొక్క పైభాగమున స్పష్టముగా పేర్కొనకున్నను పరరు కవర్లను విప్పిచూడకుండగనే తిరిగి పంపివేయడమగును.

విజయము పొందిన టెండరరు అగ్రిమెంటు వ్రాసుకొనుటకుగాను మ. 2—30 పైసలు స్టాంపుడ్యూటీ చెల్లించవలెను.

ఏ కారణము తెలియపర్చకుండా ఏ టెండరును లేదా అన్నింటిని నిరాకరించుహక్కు ఈ క్రింది సంతకపుదారునికే రిజర్వు చేసుకొనడమైనది.

(సం) పి వి బి. కృష్ణారావు, సూపరింటెండింగ్ ఇంజనీర్.

భీమవరం మునిసిపాలిటి

ఆస్తిపన్ను విధింపు ప్రకటన

భీమవరం పురప్రజలకు ఇందుమూలమున తెలియజేయునది ఏమనగా, 1963 సం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము సెక్షన్ 83 ననుసరించి భీమవరం పురపాలక సంఘమువారి 13 - 10 - 69 తేదీ నం. 270 రు తీర్మానంలో మునిసిపాలిటీ చట్టము సెక్షను 81 మరియు 85 ప్రకారము విద్యాపన్ను విధింపును పొడిగించుటకు చేయబడిన పరరు పొడిగింపు విధింపు విషయంలో మునిసిపాలిటీ చట్టం 81 ప్రకారం యావన్మంది ప్రజలకు తెలియ జేయుటకు - 16 - 11 - 69 తేదీ విజ్ఞానచక్రం పత్రికలలోను, ది 1 - 12 - 69 తేదీ నమదర్శినిలోను ప్రచురించి అభ్యంతరములు, సలహాలు ఒక నెల గడువులో కోరడమైనది.

ఏవిధమైన సలహాలుగాని, అభ్యంతరములుగాని, దాఖలుకాని కారణమున భీమవరం పురపాలక సంఘమువారు 12 - 1 - 70వ తేదీ నెం. 351రు తీర్మానంలో ఆస్తిపన్నుపై విధింపు విద్యాపన్నును 1 - 4 - 70 నుండి యీ క్రింది షెడ్యూలులో చూపబడిన ప్రకారం 12½ శాతం నుండి 15 శాతంకు పొడిగించుటకు తీర్మానం చేసియున్నారు.

షెడ్యూలు

ఆస్తిపన్ను :-

1965 సం. మునిసిపాలిటీ చట్టము సెక్షను 85 ప్రకారం ఆస్తిపన్నుపై విధించు విద్యాపన్ను యీ క్రింద చూపబడిన విధముగా తది 1 -4 -70 నుండి పొడిగించిన పన్ను విధింపబడును. ఆస్తిపన్నులో, ఇండస్ట్రియల్, భాగిస్థలములపన్ను, వ్యవసాయ భూములపై పన్ను చేరియున్నవి.

ఆస్తిపన్ను వివరం	సంవత్సరపు అద్దెవిలువపై విధింపబడు ఆస్తిపన్ను	క్యాపిటల్ విలువపై విధింపబడు ఆస్తిపన్ను	గ్రేడెడ్ టేక్సుపై విధింపబడు పన్ను: సంవత్సరపు అద్దెవిలువపై విధింపబడు ఆస్తిపన్ను	క్యాపిటల్ విలువపై విధింపబడు ఆస్తిపన్ను
	ప్రస్తుతపు రేటు / కొత్తగా విధింపబడు రేటు	ప్రస్తుతపు రేటు / కొత్తగా విధింపబడు రేటు	ప్రస్తుతపు రేటు / కొత్తగా విధింపబడు రేటు	ప్రస్తుతపు రేటు / కొత్తగా విధింపబడు రేటు
విద్యాపన్ను	ఆస్తిపన్నులో 12½%	ఆస్తిపన్నులో 15 %	ఆస్తిపన్నులో 15%	

భీమవరం, 23-1-70 } (సం.) పి. జి. శ్రీరాములు, కార్యదర్శి, భీమవరం మునిసిపాలిటీ.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

జమ్మలమడుగు పంచాయతి

ప్రకటన

ఇందుమూలమ యావన్మంది తెలియజేయునదేమనగా 1970 - 71 సం. కు (1) దిగువ పన్నులు (2) బంధ్ పెట్టు (3) జంతువధశాల (కబేళా) (4) బస్సుస్టాండులో మరుగుదొడ్డు వసూలు చేసుకొనుటకు 11 - 2 - 70 తేది బుధవారము పొయింత్రము 3 గంటల నుండి జమ్మలమడుగు పంచాయతి ఆఫీసులో బహిరంగ వేలములు, టెండర్లు ఆఫీసు వారిచేగాని, లేక వారి అనుమతిపొందిన వారిచేగాని చేయబడును. ఆ దినము బహిరంగ వేలములు వేయగా మిగిలిన వేలములు మరుసటి దినము పొయింత్రము 3 గంటల నుండి వేయబడును. వేలములో పాల్గొనదలచు వారు నిర్ణీత డిపాజిట్టు చెల్లించి పాల్గొనవలయును. వేలము పరతులు వగైరాలు ఈ ఆఫీసు పనివేళలు కాలములో తెలిసికొనవచ్చును.

II మరియు జమ్మలమడుగు పంచాయతి వారి నెం. 1 మరియు నెం. 2 కమ్మపు బండ్లకు నాలుగు ఎద్దులు, రెండు బండ్లు, ఇద్దరు మనుషులు కనువు తోలుటకున్నవి, పైలబండికి ఒక మనిషి, ఒక యెద్దు పెంట తోలుకుని వెళ్లుటకున్నవి వెల 1కి ఏ రేటు ప్రకారము ఇస్తలు చేయునది టెండర్లు 11 - 2 - 70వ తేది ఉదయం 10 గం. నుండి సాయంత్రము 2 - 30 వరకు తీసుకొనబడును. అదేదినము సాయంత్రం 3 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు కండిషనులు వగయిరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పి బాలసుబ్బిరెడ్డి, బి. ఏ.
ఎక్జిక్యూటివ్ ఆఫీసు,
జమ్మలమడుగు, తేది 21 - 1 - 70.

సర్వే ఆఫ్ ఇండియా

ఒక హిందీ టైపిస్టు కావలెను. వయస్సు తేది 1 - 1 - 1970కి 18 - 21 సంవత్సరములు. (షె.కు/షెడ్యు. 26 సంవత్సరములు) కొన్ని సందర్భములలో గరిష్ఠ వయో పరిమితి నిర్ణీతవర్గము వారికిని బంధనలవేరకు సడలించబడును. అర్హతలు: (ఎ) కనీసం మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత. ఐ. ఎ. లేక ఐ. ఎస్‌సి. లేక వాటికి సమాన పరీక్షను పాసయిన వారికి ప్రాధాన్యత చూపబడును. (బి) అప్పుఅయిన దానినుంచి నిమిషమునకు 25 పదములు, చేతివ్రాతనుంచి నిమిషమునకు 20 పదములువంతున టైపుచేయగలిగినవేర్పు. కోరతగినవి: (ఎ) ఇంగ్లీషు టైపు చేయడంలో నేర్పు (బి) హిందీలోపెచ్చువిద్యార్హతలు (సి) హిందీ టైపిస్టుగా అనుభవము. సర్వీస పరిధి: మొబిలైజ్‌డ్ సర్వే యూనిట్లతో పాటు అక్టివ్ మిలిటరీ సర్వీసుతోనేవో భారత దేశంలో ఎచ్చటైనను పనిచేయవలసియుండును. జీతం: రు. 110 - 3 - 131 - 4 - 155 - ఇబి - 4 - 175 - 5 - 180 మరియు సాధారణ అలౌన్సులు. స్త్రీలుకూడ అర్హులు.

అభ్యర్థులు స్వంత దస్తూరిలో దరఖాస్తులను సీనియర్ డైరెక్టర్, స్టైలట్ ప్రొడక్షన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టు బాక్సు నెం. 1005, ఉప్పల్, హైదరాబాద్ - 39 (ఆంధ్రప్రదేశ్)వారికి అవసరమైన యోగ్యతా పత్రములతోసహా తేది 15 - 2 - 1970 లోగా అందునట్లు పంపవలెను.

మొదట ఎప్పాయింట్‌మెంటుకు టి. ఎ. యివ్వబడదు. షెడ్యూలు కులములు/తెగల అభ్యర్థులకు సింగిల్ థర్డ్‌క్లాసు రైలుఛార్జి (పాసింజరు), బస్‌ఛార్జి లేక రోడ్డు మైలేజ నిబంధనల ననుసరించి చెల్లింపబడును. అభ్యర్థులు తమపేర్లను నమోదుపరుచుటలో ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో నమోదు చేసికొని తమ దరఖాస్తు పేరంలో రిజిస్ట్రేషను నెంబరును వ్రాయవలెను.

davp 511(52)/69

శ్రీ సంజీవరెడ్డికి నెల్లూరులో సాదరం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

నెల్లూరు, జనవరి 23 : మాజీ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు కార్యకర్తల్ని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారిని నేటి మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడ పరామర్శించారు. వారికి నెల్లూరు పౌరులు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు.

పన్నాగటి పంతెనకు తమలి గట్టున పెద్ద సభిమియానా ఏర్పాటు చేయబడింది. వేలాది ప్రజలు నాయకులకు స్వాగతం ఇవ్వడం కోసం ఎండనుకూడా లెక్కచేయకుండా కూచుని ఉన్నారు.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ వెంకటసుబ్బయ్య రాగానే అవుట్లు, బాణాసంచా కాల్చారు. పలువురు వారికి పూలమాలలు వేశారు.

అక్కడనుంచి ఊరేగింపుగా శ్రీ గుడిపాటి రామచంద్రారెడ్డిగారి అతిథి గృహానికి తీసుకువచ్చారు. దాదాపు 200 చిన్న కార్లు, రేగింపులో ఉన్నాయి. శ్రీ సంజీవరెడ్డి వెంట శ్రీయుతులు ఎ. చిదంబరరెడ్డి, శ్రీమతి డి. ఇందిర ప్రభృతులు వచ్చారు.

దారి పొడవునా రోడ్డుకు ఇరుప్రక్కలా జనం బారులు తీరి నిలబడి హర్షధ్వానాలతో నాయకులకు జేజేలు. నిజానికి రెడ్డి కాంగ్రెసు నాయకులకు జై అని నినాదాలు మిన్నంటాయి కాబట్టి.

నాయకులకు స్వాగతం ఇచ్చినవారిలో శ్రీయుతులు జి.వి. కేశవులు, గండవరపు పాపయ్యారెడ్డి, రేబాల లక్ష్మారెడ్డి, రేబాల దశరథరామిరెడ్డి, పేనకూరి గోపాలకృష్ణారెడ్డి, గుమ్మపట్టి రామచంద్రారెడ్డి, పుచ్చలూరి సోదరులు రెడ్డి, పూనూరు రాఘవరెడ్డి, పేమెల సుబ్రహ్మణ్యం, కుడిపాటి రామిరెడ్డి, ఆనం వెంకటరెడ్డి, ఆనం భక్తవత్సలరెడ్డి, ఎం.వి. కృష్ణారెడ్డి, బి. శ్రీనివాస రామిరెడ్డి, ఆ స్థ పిలరామిరెడ్డి, ఎస్. నారాయణరెడ్డి, పి.ఎల్.ఎస్. శర్మ, రామనాయుడు, పి. మదనిరెడ్డి, మూపూరు రాఘవరెడ్డి, చెంచాల పాపిరెడ్డి, పిలలంపల్లి ఉన్నారు.

నాయకులకు శ్రీ రేబాల లక్ష్మీ నరసింహారెడ్డి సెంటు చేశారు. సెంటులో శ్రీ ఎన్. సిద్ధయ్య పద్యాలు చదివారు.

శ్రీ సంజీవరెడ్డి గుంటూరుజిల్లా, వల్లూరు పంచాయతీలకు ఎలక్షనులు ప్రకటించిన తరువాత కాంగ్రెసు నాయకులు శ్రీ పి. చిదంబరరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి వారి బృందం వల్లూరులో పంచాయితీ కూడా పుట్టక అక్కడికి వచ్చి, అయితే నాయకులను కలవడానికి వచ్చినట్లు ఎవరికీ తెలియకుండా రాత్రి ప్రజలు మేలుకొనకుండా రాత్రి రాత్రి వల్లూరు చేరారు. వారు ఇక్కడ ఎవరినీ కలవలేదు. వారు ఇక్కడ ఎవరినీ కలవలేదు. వారు ఇక్కడ ఎవరినీ కలవలేదు.

23 వ తేదీ నెల్లూరు టౌనహాలులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తున్న శ్రీ సంజీవరెడ్డి.

మార్క్సిస్టు-ఫార్వర్డ్ బ్లాక్ వర్గాల మధ్య ఘర్షణలో ఒకరి మృతి

ఇద్దరికి గాయాలు: తూర్పు కలకత్తాలో దుర్ఘటన

కలకత్తా, జనవరి 27 : తూర్పు కలకత్తాలోని నార్త్‌కలకాంగా ప్రాంతంలో నిన్న మార్క్సిస్టు పార్టీ మద్దతుదార్లకు, ఫార్వర్డ్‌బ్లాక్ అనుయాయులకు జరిగిన సంఘర్షణలో ఒక వ్యక్తి మృతి చెందారు, మరో ఇరువురు గాయపడ్డారు.

రాళ్ళు, బాంబులు విసురుకోటూ, సంఘర్షణకు దిగిన గుంపును చెల్లాచెదరు చేసేందుకు పోలీసులు 15 రౌండ్లు బాష్పవాయు గోళాలు ప్రేల్చారు.

మార్క్సిస్టుపార్టీకి అనుబంధంగా వున్న డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ వారు ఆయుధాలేవీ ధరించకుండానే నిషేధాజ్ఞలు ఉల్లంఘించి, వూరేగింపు ప్రదర్శన జరిపిన సమయంలో జేలియాఘాట్ ప్రాంతంలో ఒక వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా కొట్టినప్పుడు యీ అల్లరి ఆరంభం అయింది. ఆ వ్యక్తిని అలా కొట్టినందుకు స్థానిక ప్రజలు నిరసన తెలపటం, తరువాత పరస్పరం రాళ్ళు రువ్వుకోవటం జరిగింది.

ఆ తర్వాత యీ అల్లరి పక్కన పార్కెల్ డంగా ప్రాంతానికి పాకింది. అక్కడ మార్క్సిస్టు, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీల మద్దతుదార్లు కొట్టాట ప్రారంభించారు. ముగ్గురికి గాయాలయి అందులో ఒకరు ఆస్పత్రిలో మరణించారు.

ఈ సందర్భంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

కొత్తకాంగ్రెసుకు తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసువారి మద్దతు

రాజమండ్రి, జనవరి 27: స్థానిక విక్రం హాలులో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన 400 ల మంది కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమైనారు.

శ్రీయుతులు పుండువల్లి, పద్దూరి శివ రామకృష్ణయ్య, క్రొవ్విడి లింగరాజు, పోతుల వీరభద్రరావు, వి కా అప్పలస్వామి, పాలాటి ఉప్పారావు, గోళ్ళ సదాశివరావు, బోను సత్య నారాయణ, పాలక్ దేవి సూర్యప్రకాశరావు, సలుమూరిపోతరాజు, మంత్రి శ్రీ రామలింగరాజు ప్రభృతులు ప్రసంగించారు.

ప్రధాని అభ్యుదయకర విధానాలను వివరించారు. సిండికేటువారి పర్యవసాన గర్హించారు. కెంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని, రాష్ట్రంలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాలకు సభ్యుల హర్షధ్వనాలు వెలిబుచ్చారు. ఇంతకు పూర్వం అనేక సందర్భాలలో శ్రీ కామరాజ, శ్రీ సంజీవరెడ్డి క్రమశిక్షణను ఉల్లంఘించిన ఉదాహరణలను పేర్కొన్నారు.

శ్రీ జగజీవన్‌రాం అధ్యక్షుడుగా వున్న కొత్త కాంగ్రెసుకు మద్దతును యిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఇటీవల రాజమండ్రిలో శ్రీ సంజీవరెడ్డి సభలో జరిగిన దవర్జన్యాన్ని ఖండిస్తూ, ఆ కారణంగా ఆమోయక కాంగ్రెసు కార్యకర్తలను ఆ పరు

ఆర్డినెన్స్‌ద్వారా ఒంగోలు జిల్లా

శ్రీ నిరంజన రావు విమర్శ

బందరు, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫిబ్రవరి 7 వ మహాసంకానున్న తరుణంలో ఫిబ్రవరి 2 నుండి ఒంగోలు జిల్లా ఏర్పాటు చేస్తూ ఆర్డినెన్సు జారీచేయటం ప్రజాస్వామ్యవిరుద్ధమని శాసన సభ్యులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ఒక ప్రకటనచేశారు.

---:o:---

కృష్ణా-ఏలూరు కాలువల మూసివేత

ఏలూరు, జనవరి 27: కృష్ణా - ఏలూరు కాలువ ఈ సంవత్సరం మేనెల 15 తేదీనుండి 31వ తేదీ వరకు మూసివేస్తారు. తిరువాన్ ఒకటవ తేదీ ఉదయం తెరుస్తారు. పీఠంపేట బ్రాంచ్, గోగుంట బ్రాంచ్, పెదపాడు ఎడమవైపు బ్రాంచ్, పెదపాడు మెయిన్ బ్రాంచ్, పెదపాడు కుడివైపు బ్రాంచ్, పట్టూరు మెయిన్ బ్రాంచ్, పట్టూరు ఎడమ వైపు బ్రాంచ్, ముప్పర్రు బ్రాంచ్. ఇవన్నీ వరవ్రతుల నిమిత్తం జనవరి 11వ తేదీనుండి మే 31 వరకూ మూసివేయబడతాయి. గోదావరి మెయిన్ కాలువ, కాకరపర్రు కాల్వ నరసాపురం కాలువ, గోస్తనదీ - ఏలూరు కాలువ, అత్తిలి కాలువ, ఏలూరు కాలువ జంక్షన్ కాలువ, వెంకయ్య—కయ్యేరు కాలువ పాలవయ్యేరు కాలువ ఉండి కాలువలు ఏప్రిల్ 30వ తేదీ మూయబడి,

ఉస్మానియా బి. ఓ. ఎల్. ఫలితాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జనవరి 27 : 1969 నవంబరు–డిశంబరులో జరిగిన ఉస్మానియా బి. ఓ. ఎల్. పరీక్షా ఫలితాల తాత్కాలిక జాబితా ఇది –

1. మరాటీ : మొదటి డివిజన్. నెం. 1 అంజేలా గంబీరీ,
రెండవ డివిజన్ నెం. 2 నుం 4.
మూడవ డివిజన్ నెం. 5.
నెం. 511 మూడవ గ్రూపులో మాత్రమే ఉత్తీర్ణులు.

2. సంస్కృతము – మొదటి డివిజన్ – మెరిట్ వరప్రకటం.
నెం. 6 పి. నాగి. లక్ష్మీ నరసింహాచార్యులు.
నెం. 9 డి. శ్రీనివాసాచార్య.
రెండవ డివిజన్ నెం. 10 నుంచి 13.
మూడవ డివిజన్ 7 8 15 16 19 603.
నెం. 18 513 566 పరీక్ష పూర్తి చేశారు.

3. అరబిక్ – మొదటి డివిజన్
నెం. 22 అబ్దుల్ అహమ్మద్, నెం. 27 సయ్యిద్ మొహియుద్దీన్ క్వాద్రి.
రెండవ డివిజన్ నెం. 29 37
మూడవ డివిజన్ నెం. 28 31 33

4. తెలుగు మొదటి డివిజన్ నెం. 83 కె. లక్ష్మీనుద్దీన్, 107 కె. వెంకటరెడ్డి 88 జి. యాదగిరి, 184 కె. కోదండ రామాచార్యులు.

రెండవ డివిజన్ నెం. 46 52 53 54 71 73 75 81 86 87 93 105 110 11 17 46 50 58 60 64 83 96 98 204 15 26 32 43 55 70 574 80 91 95 603 మరియు 606.

మూడవ డివిజన్ నెం. 44 45 47 49 51 55 56 58 67 68 69 72 76 77 79 82 85 91 94 97 98 100 01 04 08 19 24 26 27 29 31 36 41 43 45 47 49 53 55 56 57 59 62 65 69 71 72 75 78 79 80 81 82 86 88 89 91 92 93 94 99 201 02 03 05 08 10 14 18 నుంచి 22 25 28 29 31 33 35 నుంచి 38 41 46 47 51 60 65 66 69 76 568 69 71 76 81 83 89 93 94 96 99 600 01 02 04 05 07 మరియు 610.

కింది నెంబర్లవారు పరీక్ష పూర్తి చేశారు: 63 64 74 90 492 95 99 507 నుంచి 10 16 18 20 21 24 27 నుంచి 30 35 నుంచి 42 50 51 53 54 57 58 70 మరియు 585.

5. హిందీ : మొదటి డివిజన్ : – లేరు.
రెండవ డివిజన్ : నెం. 285 88 301 05 10 27 31 32 35 36 37 41
మూడవ డివిజన్ : నెం. 197 278 82 83 84 86 90 98 302 03 04 06 07 09 13 14 16 21 22 25 29 30 33 39 42 43 45.
కింది వారు పరీక్ష పూర్తి చేశారు :
నెం. 291 92 93 501 06 31 32 43 45 46 47 55 82 609.

6. ఉర్దూ : మొదటి డివిజన్ : 612 మీర్జా ఐతాజుల్ అహమ్మద్, 477 మహమ్మద్ అబ్దుల్ షకూర్, 428 మహమ్మద్ కాసిం.
రెండవ డివిజన్ : నెం. 352 58 70 76 77 84 85 89 91 93 94 95 405 06 10 17 19 నుంచి 22 24 26 30 33 47 52 58 59 64 66 68 72 85 86 88 573 79.
మూడవ డివిజన్ : 353 నుంచి 57 59 నుంచి 62 65 66 68 71 75 78 79 87 97 99 401 నుంచి 04 07 09 12 15 16 31 32 34 35 36 38 39 43 46 48 60 62 65 67 69 70 73 74 78 నుంచి 83 87 89 90 584 87 613 మరియు 614
కింది వారు పరీక్ష పూర్తి చేశారు :
నెం. 372 74 548 49 60 61 64.
కింది నెంబర్ల ఫలితాల నిలుపు చేశారు :
నెం. 30 65 116 77 90 209 308 64 67 69 82 83 414 50 51 54 57 71 615.

మత కల్లోలం ఫలితంగా భిలాయ్‌లో 5 గురి మృతి

10 మందికి గాయాలు: 31 మంది అరెస్టు

భిలాయ్, జనవరి 27: ఇక్కడి బోరియా కార్మిక్ శిబిర ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం ఆ స్మాత్తుగా మత కల్లోలాలు ప్రజ్వరిల్లి, ఐదుగురు మరణించడం, మరో 10 పది మంది గాయపడడం జరిగిన ఫలితంగా భిలాయ్‌లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, 144 వ సెక్షన్ క్రింద నిషేధపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులు వారం రోజుల పాటు అమలులో వుంటాయి.

ముగ్గురు మృతుల దేహాలను బోరియా శిబిర సమీపాన గల హిందూనా ప్రాంతంలో కనుగొనడం జరిగింది. సంఘర్షణలో గాయపడిన 12 మందిని పోలీసులు ఆసుపత్రిలో చేర్చగా, అక్కడ యిద్దరు మరణించారు.

31 మందిని కస్టడీలోకి తీసుకొనడం జరిగింది. దుర్గ్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రస్తుతం భిలాయ్‌లో మకాం చేసివున్నారు.

నిన్న మధ్యాహ్నం అనంతరం పట్టణంలో కొత్త సంఘటనలేమీ జరగలేదని, నేడు పట్టణం అదుపులో వున్నదని అధికారులు చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ మామూలుగానే పని చెస్తున్నది.

మంత్రి జలగం పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 27: రాష్ట్ర హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు జనవరి 28 న హైదరాబాద్ నుంచి కర్నూలు వెడతారు. 29 న రాజధానికి తిరిగి వస్తారు.

తిరిగి 30 వ తేదీన విమానంలో విజయవాడ వెడతారు. జమిగొల్వే పల్లిలోని విశ్వకవి విద్యానికేతన్ వార్షికోత్సవంలో పాల్గొంటారు. మరుసటి రోజున వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ పి. జి. కోర్సుల కొత్త భవనానికి ప్రారంభోత్సవం చెస్తారు. ఫిబ్రవరి 1 వ తేదీన సింహాచలం, ఉద్దానం ప్రాంతాలలోను, ఫిబ్రవరి 2 వ తేదీన పార్వతీపురం, ఎల్విన్ పేట ప్రాంతాలలోను పర్యటిస్తారు. చిలకలపల్లి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తారు. ఫిబ్రవరి 3 వ తేదీన శంకవరం గిరిజన గ్రామాలను సందర్శిస్తారు. దుగ్గి దుర్రులో శ్రీ మల్లి పూడి పల్లం రాజు స్మారక వెటర్నరీ ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తారు.

మరుసటి రోజున కాకినాడలో జిల్లా పరిషత్ నిర్వహించే అంతర్ పాఠశాల నృత్య, సంగీత పోటీలను ప్రారంభోత్సవం చేస్తారు. ఫిబ్రవ 5 వ మారేడుపల్లి, జగ్గంపేట, రాజమండ్రిలను సందర్శిస్తారు. ఫిబ్రవరి 6 వ రాజధానికి తిరిగి వస్తారు.

ఆంధ్రలో శ్రీమతి తారకేశ్వరి పర్యటన రద్దు

హైదరాబాదు, జనవరి 27: కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హా అస్వస్థురాలు అయినందు వలన రేపటినుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఆమె ఉద్దేశించిన మూడు రోజుల పర్యటన రద్దు అయింది.

సుందరయ్య బస ఢిల్లీ ప్రయాణం

ప్రధానితో చర్చలకు

కలకత్తా, జనవరి 27: పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, అతివాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడు హఠాత్తుగా ఢిల్లీకి ఇక్కడ నుంచి విమానంలో వెళ్లారు. నేటి రాత్రి వారు ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకొనగలరట. అతివాద కమ్యూనిస్టు నాయకుల కోరిక మీద ఈ సమావేశానికి ఏర్పాటు జరిగినట్లు తెలుస్తున్నది.

– – o:o – –

ప్రధానితో గుర్నాంసింగ్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 27: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేటి మధ్యాహ్నం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

చండీఘర్ సమస్య పై కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని జనవరి 31 లోగా ప్రకటించడం అత్యవసరమని శ్రీ గుర్నాంసింగ్ ప్రధానికి గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది.

ఫిబ్రవరి 1 లోగా చండీఘర్‌ను పంజాబ్‌కు అప్పగించకపోతే, ఫిబ్రవరి 1 వాడు ఆత్మాహుతి చేసుకుంటానని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రకటించివున్నారు.

బొంబాయిలో పెద్ద అగ్ని ప్రమాదం

కోటకొలది ఆస్తులకు తీవ్ర నష్టం

బొంబాయి, జనవరి 27: బొంబాయి రేవులోని గిడ్డంగులలో నిన్న పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. పన్నెండు అగ్నిమాపక దళం వాహనాలు, అనేకమంది సిబ్బంది దాదాపు ఎనిమిది గంటలపాటు మంటలను ఆర్పటానికి కృషి చేయవలసి వచ్చింది. ఈ ప్రమాదంలో కోట్ల రూపాయల విలువగల ఆస్తి నష్టం వచ్చినట్లు అంచనా వేశారు.

రసాయన పదార్థాలు గల ఒక గిడ్డంగిలో మంటలు వ్యాపించాయి. గ్యాంగు కూలీలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లిపోయారు.

మంటలకు రసాయన పదార్థాలు గల సామగ్రి సింథెటిక్ స్పెంజర్, కాయధానాలు, ప్రత్తి బెళ్లు, విలాస వస్తువులు గల పెట్టెలు ఆహుతి అయినవి.

ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. బొంబాయి రేవు గిడ్డంగులలో ఇంత పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం జరగడం ఎనిమిదేళ్ల తర్వాత ఇదే ప్రథమం.

విశిష్టాద్వైత ఉభయ వేదాంత మహాసభలు

మహబూబాబాద్ మానుకోట, జనవరి 27 : శ్రీమద్విశిష్టాద్వైత వేదాంత విజ్ఞాన ప్రచారణీ పరిషత్ ఆధ్వర్యాన ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు అఖిలాంధ్రప్రదేశ్ విశిష్టాద్వైత ఉభయ వేదాంత మహాసభలు తేనుగోపాలస్వామి దేవాలయంలో జరుగుతాయి. దేవదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు సభలను ప్రారంభిస్తారు.

రాజధాని వార్తలు

ఉత్తమజీవన రక్షా పతకం

శ్రీ కొండా సత్యనారాయణకు గవర్నర్ చే ప్రదానం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 27: రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ నిన్న ఎనిమిదిమంది పోలీసు అధికారులకు, ఒక పి. డబ్ల్యు. డి సూపర్వయిజర్‌కు ప్రశంసా పతకాలను నిన్న ఇక్కడ జరిగిన రిపబ్లికు దినోత్సవ సభలో బహూకరించారు.

రిక్రూట్ అయిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ టి. కృష్ణారెడ్డికి రాష్ట్రపతి పోలీసు, అగ్నిమాపకపతకాన్ని, అవినీతివిరోధక శాఖ డైరెక్టర్ శ్రీ సి. బి. పటేల్, కర్నూలులోని ప్రత్యేక పోలీసు దళం కమాండర్ శ్రీ బి. నాగిరెడ్డి, విశాఖపట్నం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. రాజు, పరంగల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. రఘునాథ సింగ్, గోదావరి శాఖ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. వి. లక్ష్మణరావు, నిర్మల్ డిప్యూటీ పోలీస్‌సూపరింటెండెంట్ (శ్రీ పి. సుబ్రహ్మణ్యరెడ్డి, పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టర్ ఆపిషియేటింగ్) శ్రీ ఎస్. రాజారావుగార్లకు ప్రముఖ్యమైన సేవ చేసినందుకు పోలీసు పతకాలను బహూకరించారు.

తన ప్రాణాలకుకూడా ముప్పు ఏర్పడగల పరిస్థితులలో లెంగి. సమయస్ఫూర్తితో సాహసంతో వ్యవహరించిన శ్రీ పెద్దం ప్రాజక్టులోని పి.డబ్ల్యు.డి సూపర్వయిజర్ శ్రీ కొండా సత్యనారాయణకు ఉత్తమ జీవన రక్షా పతకాన్ని గవర్నర్ ప్రదానం చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజక్షురామ్ శ్రీ సత్యనారాయణ సాహసకృత్యం వివరాలను చదివి వినిపించారు.

1968లో కృష్ణానది గర్భంలో శ్రీశైలం ప్రాజక్టుకు పునాదులు త్రవ్వుతున్నప్పుడు ఊటనీటిని తోడివేయడానికి పెద్దపంపులను అమర్చారు. 70, 80 అడుగులలోతునకూడా త్రవ్వడం మనుల జరిగెని, అయితే తరచు పంపులకు భూమి అడ్డురావటంతో నీటి లోపలికిపోయి భూమిను తీసివేయడానికి ఇత్యేకమైన కొలతలు తీసుకొని పనివారిని నియోగించారు. 1968 మే 4వ తేదీన ఒక కార్మికుడు విద్యుత్ఘాతంవల్ల స్పృహతప్పిపోయి పంపుపున్న బావిలో మునిగిపోతుండగా తోటికార్మికులు అతడిని రక్షించడానికి సాహసం చేయలేక పోయారు. బావిలో నీళ్లమట్టం పెరిగిపోతోంది. ఇంజనీరు శ్రీ కొండా సత్యనారాయణ బావిలోకిదూకి ఆ కార్మికుని బయటకు లాగి అతని ప్రాణాలను కాపాడారు.

ఎర్రమంజిల్ వద్ద ఆంజనేయస్వామి విగ్రహం లభ్యం

హైదరాబాదు, జనవరి 27 : ఇక్కడి ఎర్రమంజిల్ ఆదివారం ఉదయం ఎనిమిదింపావు గంటలకు ఎర్రమంజిల్ కాలనీలో ఎత్తిపోతల పథకం ఇంజనీర్ కార్యాలయం దగ్గర నైరుతి మూలన కొండపైన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం లభ్యమైంది.

అక్కడకు ఆ సమయంలో అటుగా వెళ్లారట్ట వచ్చిన కొందరు బాలకు ఈ విగ్రహం కనిపించింది. ఈ వార్త వ్యాపించగానే కాలనీ వారు, చుట్టుపట్ల ప్రాంతాల వారు అక్కడ ఆంజనేయస్వామిని దర్శించి, పూజలు చేయిస్తున్నారు.

పంచాయతీరాజ్య శాఖలో మార్పులు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జనవరి 27 : పంచాయతీ రాజ్య కమిషనర్ కార్యాలయాన్ని, సచివాలయంలోగల ప్రణాళిక, పంచాయతీ రాజ్య శాఖలోని పంచాయితీ రాజ్య విభాగాన్ని విలీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయ కేడర్‌లో గల అధికారులు, సిబ్బంది, స్థానిక పరిపాలన మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయంనుండి బదిలీ చేయబడి, పంచాయతీరాజ్య కమిషనర్ కార్యాలయంలో లయిస్తూ పనిచేస్తున్న సిబ్బంది, ఈ విభాగానికి బదిలీ చెయబడతారు. ఈ బదిలీ తక్షణం అమలులోకి వస్తుంది.

ఈ సందర్భంగా ఈ నియామకాలు జరిగినట్లు ప్రకటించబడింది

ప్రణాళికలు, పంచాయతీరాజ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శిని, పంచాయతీ రాజ్య కమిషనర్ శ్రీ ఐ. జె. నాయుడు ఐ. ఎ. ఎస్. స్థానే నియమించడం జరిగింది.

ప్రణాళికలు, పంచాయతీరాజ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి విదేశాలలో ఉన్నందున, ప్రస్తుతం కార్యదర్శి విధులనునిర్వర్తిస్తున్న శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, ఐ. ఎ. ఎస్. ను పంచాయితీరాజ్య కమిషనర్‌గా నియమించడం జరిగింది.

పంచాయతీరాజ్య రెవిన్యూ బోర్డు సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. చంద్రయ్య ఐ. ఎ. ఎస్., శ్రీ ఎం. ఎం. పాల్‌లను బదిలీ చేసి, సచివాలయంలోని ప్రణాళికలు, పంచాయితీరాజ్యశాఖలోనిపంచాయితీరాజ్య విభాగంలో ఉపకార్యదర్శులుగా నియమించడం జరిగింది.

ఎం. ఎం. ఎల. సి. పరీక్ష రుసుములు: గడువు తేదీ పొడిగింపు

హైదరాబాద్, జనవరి 27 . 1969 లక్ష్యంగలో జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరైనవారు 1970 ఏప్రిల్‌లో జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరైనవారు ఆలస్య రుసుము 2 రూపాయలతోనూ రుసుములన్న కట్టడానికి దరఖాస్తులను అందజేయడానికి గడువు తేదీ 20–1–1970 నుంచి 31–1–1970 కి పొడిగించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యదర్శి శ్రీ ఎస్. థామస్ ప్రకటించారు.

మంత్రి శ్రీ లక్ష్మీసరసయ్య పర్యటన రద్దు

హైదరాబాదు, జనవరి 27 రవాణా శాఖమంత్రి డాక్టర్ సి. ఎల్. లక్ష్మీసరసయ్య ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు చేసుకున్న టూరు రద్దు అయింది. విశాఖపట్నం జిల్లాలో పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

రాష్ట్ర రాజకీయ మహాసభ యిదా

ప్రగడ కోటయ్య ప్రకటన

చీరాల, జనవరి 27: కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిబ్రవరి 14, 15 తేదీలలో సింగరాయకొండలో జరుపదలచిన రాష్ట్ర రాజకీయ మహాసభ ప్రతినిధులకు వారందరికీ పంపిణీ కావలసిన కూపన్లు, కార్డులు ఇవ్వడం పూర్తయిందని శ్రీ ప్రగడ కోటయ్య చెప్పారు.

ఫిబ్రవరి రెండవ వారంలో హైదరాబాదులో జరిగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి సమావేశంలో మహాసభ తేదీలను నిర్ణయిస్తారని కూడా ఆయన చెప్పారు.

సాహిత్య, సంగీత, నృత్య కళాకారులకు బిరుదులు

రిపబ్లిక్ దినోత్సవ బిరుదాంకిత జాబితా

న్యూఢిల్లీ, జనవరి 27: భారత రిపబ్లిక్ 21 వ వార్షికోత్సవం సందర్భంలో రాష్ట్రపతి పద్మవిభూషన్, పద్మశ్రీ బిరుదులు బహూకరించిన వారి పేర్ల జాబితా ఇది:

ఈ క్రింది ప్రముఖులకు పద్మవిభూషన్ బిరుదు ఇవ్వబడింది:

భారతప్రభుత్వ మాజీ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఆంతోనీలాస్ప్‌లాట్‌డయాస్, ఇండియా స్టీల్స్ కంపెనీ కలకత్తా చెయిర్మన్ అర్కాట్ రామస్వామి ముదలియార్, ఐక్యరాజ్యసమితి ఆహారవ్యవసాయ సంస్థ మాజీ డైరెక్టర్–జనరల్ డాక్టర్ బి.నయుడమ్మన్, పశ్చిమబెంగాల్ మాజీ పదాతిదళాధిపతి జనరల్ పరమశివ ప్రభాకర కుమారమంగళం స్వర్గస్థులైన సోస్ట్ స్టైల్ గ్రూప్‌కెమికల్స్ సురంజన్ దాస్, అలహాబాద్‌కు చెందిన విద్యావేత్త, చరిత్రకారుడు డాక్టర్ తారాచంద్.

ఈ క్రింది వారికి పద్మభూషన్ అవార్డు లభించింది :–

లక్నోకు చెందిన తబలావాద్య నిపుణులు శ్రీ అహమ్మద్ జాన్ తిరక్వా, న్యూయార్క్‌లో ఉంటున్న సాహిత్యవేత్త డాక్టర్ అమియా చక్రవర్తి, మహారాష్ట్రలోని వర్కాలు చెందిన సంఘసేవకులు శ్రీ అనంతరావు ఉరవు శ్రీ అన్నాసాహెబ్ వాసుదేవరావు సహస్రబుద్ధే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావు అన్నాజీ మండ్లోయ్, ఢిల్లీకి చెందిన ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ బిరేంద్రనాథ్ గంగూలీ, కలకత్తాకు చెందిన నవల రచయిత శ్రీ బుద్ధదేవబోస్, భారత ప్రభుత్వ కేంద్ర జలవిద్యుత్ కమిషన్ చెయిర్మన్ శ్రీ ధ్రువేది అప్పల నరసింహారావు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కవి శ్రీ గుర్రం జాషువా, ఢిల్లీకి చెందిన ఆర్థికశాస్త్రవేత్త డాక్టర్ బిరేంద్రనాథ్ వహ, కాన్పూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టరు డాక్టర్ పురుషోత్తం కాశీనాథ్ కేల్కార్, ఇండియన్ ఇన్‌కు చెందిన శిల్ప శ్రీ రామ్‌కింకర్ బైజ్, న్యూఢిల్లీకి చెందిన అర్జునిస్టు శ్రీ రతన్‌లాల్ జోషి, కలకత్తాకు చెందిన నాటక రచయిత శ్రీ శంభువ్రత, న్యూఢిల్లీ నందు సేవకులు కుమారి సురేందర్‌పాల్ సింగ్, హైదరాబాద్‌లోని రచయిత, గ్రంథకర్త డాక్టర్ పయ్యావుల శ్రీనివాస్, కోయంబత్తూరు చెందిన వ్యక్తి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్, విజయవాడకు చెందిన సాహిత్యవేత్త శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కలకత్తాకు చెందినజర్నలిస్టు శ్రీ వికేకానందమహోపాధ్యాయ లక్నోకు చెందిన రచయిత శ్రీ యూసీసాలీ.

ఉస్మానియా: బి.ఎస్‌సి పార్టు 2. ఫలితాలు

హైదరాబాదు, జనవరి 27: 1969 లో జరిగిన బి. ఎస్ సి. పార్టు 2, (ఒ. ఆర్) పరీక్షా ఫలితాలు ఇవి:

మొదటి డివిజన్:–

నెం.	పేరు.
509	తహిర్ అలీఖాన్
806	నాడువరపు జానకిరామ్.

రెండవ డివిజన్:
నెం: 505 583 599 981 1078 1127 1199 1287 1290 1337 1338 1339 1341.
ఉత్తీర్ణులు: 501 535 581 591 592 593 601 615 640 804 805 814 868 929 932 980 1067 1068 1077 1105 1106 1225 1235 1239 1244 1259 1275 1325 1336.

సత్తెనపల్లి, జనవరి 27:

మద్రాసు గుర్రపు పందెంలో సత్తెనపల్లి వాస్తవ్యుల శ్రీ కొలనేని వెంకటేశ్వర్లు రు.40 వేలు గెలిచారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నేడే

మా బ్రాంచీలు యీ క్రింది కేంద్రములలో ప్రారంభింపబడుచున్నవని ప్రకటించుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

1.	అఫ్జల్‌పూర్	గుల్బర్గా జిల్లా, మైసూరు రాష్ట్రం.
2.	ఆత్మకూరు	మహబూబ్‌నగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
3	వర్మపురి	కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
4.	జెవార్గి	గుల్బర్గా జిల్లా, మైసూరు రాష్ట్రం.
5.	కేసముద్రం	వరంగల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
6	కోటగిరి	నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
7	నారాయణఖేడ్	మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
8.	సిరిపూర్	ఆదిలాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
9.	వేములవాడ	కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఈ బ్రాంచీలు అన్ని రకములైన బాంకింగ్ వ్యాపారములను చేయగలవు. మీరు యీ బ్రాంచీలకు విచ్చేయవలసినదిగా హృదయపూర్వకమైన స్వాగతము యిచ్చుచున్నాము.

పి. సీతాపతిరావు,
జనరల్ మేనేజర్.

ఇండోర్‌లో విద్యార్థులకు పోలీసులకు తీవ్ర ఘర్షణలు

దుకాణాలు. బ్యాంకులు. బస్సులపై రాళ్ల వర్షం : 7 గురు విద్యార్థుల అరెస్టు

ఇండోర్, జనవరి 27: నేడక్కడి కేంద్ర కార్యాలయ ప్రాంతంలో, ఇక్కడ సంఘటనలో విద్యార్థుల గుంపు చెలరేగిపోయి, విపరీతంగా రాళ్ల వర్షం కురిపిస్తూ, పోలీసులపై దాడి జరపడంలో, ఉక్కు శిరస్త్రాణాలు, తరిమిన పోలీసులు, లాఠీలు జులిపిస్తూ, రెండుసార్లు రంగంలోకి దుముకవలసి వచ్చింది.

దుకాణాలు, బ్యాంకులు, ఎగిరే రవాణా బస్సులు, ఆకాశి పోలీసు వాహనాల పై మూడు రాళ్ల విసరడం సాగించిన విద్యార్థులను పుర చెదరగొట్టడానికి ఒక సందర్భంలో పోలీసులు లాఠీచార్జీ చేశారు. బజార్లు నా ప్రాంతంలో రెండు బ్యాంకుల తలుపుల అద్దాలు, బద్దలై పోయాయి. కొన్ని బస్సులు మూడు పోలీసు వాహనాలు, ఇక్కడ దుకాణాలు దెబ్బ తిన్నాయి.

అంతకు ముందు జరిగిన సంఘర్షణలో పోలీసుల లాఠీచార్జి వల్ల కోపోద్రిక్తులైన ఈ గుంపు, పోలీసుల పై దాడి జరిపి, పుర మందిరం ఆవరణలో గాంధి ప్రదర్శన కొనం ఏర్పాటుచేయబడుతున్న ఒక పాకకు నిప్పు పెట్టారు. అగ్నిమాపక దళం మంటలను ఆర్పివేసింది.

ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లతో సహా కనీసం 15 మంది పోలీసు సిబ్బంది, పలువురు విద్యార్థులు ఈ రెండు సంఘర్షణల్లోనూ గాయపడ్డారు. ఉపకార్య వ్యయానికు వ్యతిరేకంగా ఇటీవల విద్యార్థులు చేపట్టిన ఆందోళన నిన్న రాత్రి నెహ్రూ స్టేడియం వద్ద జరిగిన రిపబ్లిక్ దినోత్సవ విద్యాసభలో రాళ్లదెబ్బలకు పది మంది పోలీసులు గాయపడిన సంఘటనకు సంబంధించి అరెస్టు అయిన 7 గురు విద్యార్థులను విడుదల చేయాలని కోరుతూ, స్థానిక కళాశాలకు చెందిన దాదాపు ఏడు వందల మంది విద్యార్థులు కేంద్ర కొత్వాలిని చుట్టుముట్టి స్థానిక పోలీసులు తెలిపారు.

అరెస్టయిన విద్యార్థులను కోర్టు రిమాండు మేరకు జైలులో పెట్టవలసి వస్తుందని వారిని విడుదల చేయడానికి వీలు లేదని జిల్లా అధికారులు చెప్పగా విద్యార్థులు కోపోద్రిక్తులై, పోలీసుల పై రాళ్ల విసరడం ప్రారంభించారు. పోలీసులు వారిని లాఠీలతో తరిమికొట్టారు.

విద్యార్థులు కొద్ది సేపు తర్వాత కొత్వాలి ముందు తిరిగి గుమి కూడి, రాళ్ల వర్షం కురిపించడం ప్రారంభించారు. పోలీసు సిబ్బంది, హెచ్చరికలు జారీ చేసి దాదాపు మూడు గంటల పాటు వారినెదుర్కోవలసి వచ్చింది.

సుంపు విడిచిన తాయి ఒకటి ఒక ఎస్ ఇన్‌స్పెక్టర్ తల పై తగలగా పోలీసులు రెండవ సారి లాఠీచార్జీ జరిపారు. పలువురు విద్యార్థులకు లాఠీ దెబ్బలు తగిలాయి. ఒక విద్యార్థిని ఆసుపత్రికి తీసుకు పోవడం జరిగింది.

ఎస్. ఎస్. ఎల. సి. పరీక్ష

ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీ ఎస్. థామస్ ఈ క్రింద పేర్కొన్న ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరైనవారు 1970 ఏప్రిల్‌లో జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరైనవారు ఆలస్య రుసుము 2 రూపాయలతోనూ రుసుములన్న కట్టడానికి దరఖాస్తులను అందజేయడానికి గడువు తేదీ 20–1–1970 నుంచి 31–1–1970 కి పొడిగించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీ ఎస్. థామస్ ప్రకటించారు.

మంత్రి శ్రీ లక్ష్మీసరసయ్య పర్యటన రద్దు

హైదరాబాదు, జనవరి 27 రవాణా శాఖమంత్రి డాక్టర్ సి. ఎల్. లక్ష్మీసరసయ్య ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు చేసుకున్న టూరు రద్దు అయింది. విశాఖపట్నం జిల్లాలో పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

వేగమైనది. సురక్షితమైనది. ఖాయమైనది.

ఎలా?

సదరన్ రోడ్‌వేస్ వారి సరికొత్త "పాయింట్-టు-పాయింట్" పార్సెల్ సర్వీసుకి మా కాకినాడు లందరూ సుస్వాగతం పలికారు. ఎందుకనుకున్నారు? ఇది ఎక్కువ వేగంగాను, సురక్షితంగాగాను చేరుకుంటుందన్నమాట. ఇంకా అనేక కేంద్రాలకు దీన్ని విస్తృత పరచబడుతూవుంది. తమ నిలవలను సదరన్ రోడ్‌వేస్ ద్వారా వేగంగా, సురక్షితంగా రవాణా చేయుటద్వారా ఖర్చు తగ్గించుకొనగోరే వ్యాపారులకి మరీ సంతోషదాయకం!

సదరన్ రోడ్‌వేస్ ఈ లక్ష్యమును సాధించింది. ఎందుకంటే—

- ప్రయివేటు రంగంలో వారే అత్యధికమైన రోడ్డు రవాణా ఆపరేటర్లు.
- వారు నడిపే లారీలకు వారే సొంత దారులు.
- ప్రతి పనిలోను, ప్రతి సర్వీసు పాయింటులోను పూర్తిగా తర్ఫీదయిన పనివారి కంట్రోలు గలదు.
- వారి ప్రతి డ్రైవరు మంచి చూపు, కంటి పాటవం సమన్వయం మనస్తత్వం, శారీరక శాస్త్రాలలో పరిపూర్ణమైన పరీక్ష చేయబడుదురు.
- వారి లారీలు పోయే దారులలో ప్రతి వంద మైళ్లకొకచోట రిపేరు, మెయింటినెన్సు షాపులు వున్నాయి.

ఈ విధముగా సదరన్ రోడ్‌వేస్ తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, కేరళ ప్రజల పరిపూర్ణ విశ్వాసాన్ని చూరగొంటున్నది.



మీరు టి.వి.యస్.ని విశ్వసించవచ్చు

TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రయివేట్ లిమిటెడ్,
(టి.వి.యస్. గ్రూప్ కంపెనీలో ఒక సభ్య సంస్థ)
మధురై

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. పుష్య బ : షష్ఠి
1970 సం. జనవరి 28 బుధవారం
బుధ: షష్ఠి: పూర్తి: వాస్త: రా. 11.57, వర్జ్యం : ఉ. 7.04 మొదల 8.48 వరకు.

1970 సం. జనవరి 29 గురువారం
గురు: సప్తమి ఉ. 7.34, చిత్త: రా. 1.16, వర్జ్యం: ఉ 8.23 మొదలు 10.04 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము సరవ ధర్మపథముల్ వెల్లన్.
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. పుష్య బ. షష్ఠి
బుధ వారం

కొత్తఆహార విధానం

ఈనెల 25 న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక ముందు ప్రభుత్వం అనుసరించనున్న నూతన ఆహార విధానాన్ని ప్రకటించారు. ఈ విధానాన్ని అనుసరించి ఉత్పత్తిదారులపై విధింపబడుతున్న ధాన్యపు లెవీ రద్దయిపోతున్నది. అంతేగాక బియ్యం సేకరణకు, రవాణాకు రాష్ట్రాన్ని రెండు "జోన్"ల క్రింద విభాగిస్తున్నారు. ఇప్పుడు ఇటువంటి సౌలభ్యంకోసం రాష్ట్రం ఆరు "జోన్" లుగా విభజింపబడి ఉంది. ఈ పద్ధతి ఈ కొత్త విధానంక్రింద రద్దై, దాని స్థానే ఈ కొత్త 'జోన్' ల పద్ధతిని ఫిబ్రవరి 1 నుంచి అమలులోనికి వస్తుంది. అనగా రాష్ట్రాన్ని రెండు ఆహారమండలాలుగా ఆరోజునుండీ ఏర్పాటు చేస్తారు.

ఇప్పుడు రాష్ట్రంలో విశాఖపట్టణంలోను, జంటనగరాలలోను రేషనింగ్ ఉంది. విశాఖపట్టణంలో చట్టబద్ధమైన రేషనింగ్, హైదరాబాదు, సికింద్రాబాదులలో జేవూవీ రేషనింగ్ అమలు జరుగుతూఉన్నాయి. ఈ రెండురకాల రేషనింగ్‌ను ఫిబ్రవరి 15 నుంచి ఎత్తివేయడం జరుగుతుందని తక్కువ ఆదాయ వర్గాల సౌకర్యార్థం కొంత కాలంపాటు ప్రభుత్వం సరసధరల దుకాణాలను నడిపిస్తుందని ముఖ్యమంత్రి తమ ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇప్పుడు ఈ రకమైన నూతన విధానాన్ని తలపెట్టినందువల్ల ప్రభుత్వానికి సాలుకు 60లక్షల రూపాయల చొప్పున ఖర్చుతగ్గుతుంది. అయితే పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్నవారికి, అక్కడ పని ఉండదు గనుక, ఆ ఉద్యోగులకు ఇతర త్రా పనులు చూపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ నూతన విధానంక్రింద మిల్లర్లనుంచి బియ్యాన్ని సేకరించడం జరుగుతూ నేఉంటుంది. ఇక్కడ గూడా పూర్వంలాగానే లెవీ పద్ధతినే ఇకముందుగూడా అనుసరిస్తారు. ఇట్లా రాష్ట్రం అవసరాలకు రెండు లక్షల టన్నులు, కేంద్రం అవసరాలకు మరో రెండులక్షల టన్నులు మొత్తం నాలుగులక్షల టన్నులు సేకరిస్తారు. ఇందుకోసమే రాష్ట్రాన్ని రెండుమండలాలుగా విభాగించడం జరుగుతున్నది— ఒక మండలంలో కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలున్నూ, రెండవ "జోన్"లో తక్కిన అన్ని జిల్లాలున్నూ ఉంటాయి మొదటి జోన్‌లో రైసు మిల్లులనుంచి వారు ఆడిన మొత్తం ధాన్యం నుంచి 50 శాతం లెవీ వసూలు చేస్తారు. రెండో మండలంలో ఈ లెవీ 25శాతంగా మాత్రమే ఉంటుంది. ప్రస్తుతం ఈ మిల్లర్లపై లెవీ రాష్ట్రం మొత్తం మీద 80 శాతంగా ఉంటున్నది.

దీనినిబట్టి రాష్ట్రంలో ఇప్పుడుఉన్న జోన్‌లు రద్దు కావడమే గాక, మిల్లర్లమీద లెవీ విధింపు గూడా తగ్గుతున్నది. అయితే ఈ విధింపు శాశ్వతమే అయిన్నూ కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలతో ఏర్పాటు చేస్తున్న మండలానికి ఒక వెసులుబాటు ఇప్పుడు కొత్తగా కల్పించబడుతున్నది. "మిల్లులెవీ" ఇచ్చేసిన తర్వాతే, ఆ మిల్లులకు రాష్ట్రంలో అన్ని జిల్లాలకు బియ్యాన్ని ఎగుమతి చేసే వెసులుబాటు ఉంది. ఆ ఆరు మండలాల పద్ధతిలో ఇది లేదు. అందువల్ల ఈ కొత్త పద్ధతి కొంతవరకు మెరుగ్గా ఉన్నదనే చెప్పవచ్చు.

ఇప్పుడు ఈ పద్ధతి అమలులో లోపాలు ఏమన్నా కనిపించినప్పుడు వాటిని సరిచేసుకోవచ్చు. ఇప్పుడు ప్రకటించబడిన పద్ధతి కన్నా మెరుగ్గానే ఉన్నదని చెప్పవచ్చు.

చవాన్‌కు కరెన్సీ నోట్ల దండలు

బొంబాయి, జనవరి 27 : కేంద్రహోంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు నిన్న ఇక్కడ రూపాయి మొదలు పదిరూపాయల నోట్లవరకు కూర్చిన దండలు వేశారు.

